## ఒకటవ కథ:

పదయింది నేనిక ఆఫీసు కెళ్ళాలా లేపోత ఉద్యోగం మానేసి అడుక్కుతినమన్నావా? సుబ్బారావు వంటగదిలోకి తొంగిచూస్తూ డీసిల్ ఇంజన్‌లా కూక వేసేడు




వంటగదిలో అంతా పొగ ఏం కనపడటంలేదు

ఇంతకీ ఎక్కడ చచ్చావూ? రెండోసారి అరిచేడు

వంట గదిలోనే చచ్చాను! ఇంకా చావలేదు లెండి చచ్చానో లేదో చూస్తున్నారా? చావకపోతే కిరసనాయిలు మీద పోసి చంపుదామనుకుంటున్నారా? మీకే శ్రమ అక్కరలేదు – నేనే చస్తాను తర్వాత పోలీసోళ్ల చేతిలో మీరు చస్తారు ముప్పయిసార్లు ముక్కు చీది అంది కమల వలవల ఏడుస్తూ

చీ చీ! ఇది కొంపకాదు! సుబ్బారావు గుండెకు చిల్లులు పడేలా అరిచాడు

మీ మాటతో నేనూ ఏకీభవిస్తాను వంట గదిలోంచి విసురుగా బయటకొస్తూ అంది కమల

నీవల్లే కొంప యిట్లా అయింది! సుబ్బారావు కమల మీదమీదకు వెళుతూ అన్నాడు

కాదు మీ వల్లే అంది ఒకేలైనుమీద రెండు రైళ్లు ఎదురెదురుగా వెళుతున్నట్టు ఇద్దరూ దూసుకు పోతున్నారు

కాదు నీవల్లే రాక్షసీ

మీ వల్లే

నీవల్లేనే

నీవల్లనే

అన్నా నన్ను ఏకవచనంతో సంబోధిస్తావా? నేను నీ పతిని

పోవోయ్ దుర్మతీ!

ఆఁ!? ఎంతమాటన్నావు? నిన్నూ నిన్నూ

ఆగు! కాలు ముందుకేసావో మర్యాదక్కదు!

అమ్మో నాయనోయ్ మొగుణ్ని పట్టుకుని – కాదు పట్టుకో కుండానే ఎంతలేసి మాటలంటోంది! ఇదసలు పెళ్లాంకాదు వెనక్కి తిరిగి ఏడవటం మొదలెట్టాడు

అట్లా అయిదు నిముషాల తర్వాత మళ్లీ కమలకోసి తిరిగి అసలు దీనికంతటికీ కారణం కొంపలో 'అది లేకపోవటంవల్లనే ఇవాళ అదో నేనో తేల్చుకుంటాను దాన్ని ఇంట్లోకి తెచ్చేవరకు ఈ గుమ్మం తొక్కను అంటూ సుబ్బారావు శపదంచేసి, చేతిలోని ఆఫీసు కాగితాలు టేబులుమీద పారేసి విసురుగా బయటకెళ్ళిపోయాడు

* * *

## రెండవ కథ

ఏవిటీ మీ ఫైలు ఆయన దగ్గరుందా? అయితే మీ పని ఇక అయినట్టే చప్పరించాడు జవాను

అదేవిటయ్యా! ఎంత డబ్బయినా సరే పడేస్తాను కాయితం ఫైలూ, అన్ని కదులుతాయి రాజయ్య మీసాలు తిప్పాడు

కచకచమని నవ్వాడు జవాను రాజయ్య కంగారుపడి అదేవిటీ? ఎవరన్నా కితకితలు పెడుతున్నారా? అడిగాడు

అబ్బే అదేం కాదండీ? మీ అమాయకత్వానికి మురిసిపోయి నవ్వుతున్నాను అన్నాడు జవాను

ఇక చాల్లే ఆపు అన్నాడు రాజయ్య బస్సుకోసం చూసి చూసి విసిగిపోయిన వాడిలా

కావాలంటే వెళ్ళి ప్రయత్నించండి ఆయన డబ్బు గిబ్బూ తీసుకునే మనిషికాదు నిప్పులాంటి మనిషి చలికాలంలో అంతా ఆయన చుట్టూ మూగి చలికాసుకుంటారు ఆ కాలంలో అవీసరయితే ఈయన్ని తనగదిలోనే కూర్చోబెట్టుకుని కాలక్షేపం చేస్తారు అన్నాడు జవాను

హు! ఈ రాజయ్యంటే ఏవనుకున్నావ్? ఎంతో మంది నిప్పులాంటి వాళ్లని బొగ్గుకింద మార్చేశాను ఈడో లెక్కా అని మీసాలు మెలేసాడు అవి ఎక్కువగా మెలి తిరిగిపోయి బిరుసెక్కి చర్మాన్ని లాగేసరికి, బాధగా మూలిగి మెలి తిప్పటం మానేశాడు 'జై అవినీతి మాతా' అంటూ అతని దగ్గరి కెళ్లాడు

అయ్యా, నేను రాజయ్యను అన్నాడు వినయంగా

అతను, అంటే నిప్పులాంటి మనిషి, అంటే సూర్యారావు తలెత్తి చూసి ఏం కావాలి? క్యా హో నా? అన్నాడు

నా కాగితం మీ దగ్గరుంది అది తొరగా కదిలిస్తే మొదట సూత్రంగా నసిగాడు

మీ కాగితమా? ఇదేనా? అంటూ ఓ కాగితం తీస్తాడు సూర్యారావు

మరేనండీ, ఇదేనండి సంతోషంగా వూగిపోతూ అన్నాడు రాజయ్య

మీ కాగితం తొరగా కదవాలి, అంతేగా సూర్యారావు సూటిగా రాజయ్య కళ్లల్లోకి చూస్తూ అడిగాడు

అంతే, అంతేనండి అంతకంటే నేను కోరనండి రాజయ్య అతి వినయంగా చెప్పాడు

సరే, అని ఆ కాగితాన్ని గాల్లో కదిపాడు చాలా? అడిగాడు

అబ్బే అది గాదండి నా మాట మీ కర్థం గాలే దండి మీరు తెలుగు సినిమా పాటలు వినరాండీ? రెండర్థాల పాటలు? నామాటలు మీరు అట్లా అర్థం చేసుకోవాలండి రాజయ్య సూర్యారావు, దగ్గర వంగిపోయి చెప్పాడు

సూర్యారావు ఆశ్చర్యపోయాడు తెలుగు పాటలకి రెండర్థాలు వున్నాయా? అసలు నాకు ఒక అర్థం కూడా వున్నట్టు తోచలేదే అన్నాడు

మీరు అట్లా మాట్లాడితే, గుండె చెరువయిపోద్ది తర్వాత బైపాస్ ఆపరేషను అవసర మవుద్ది రాజయ్య అన్నాడు

మీ బాధ సరిగా అర్థమయేట్టు చెప్పండి సూర్యారావు తలపట్టుకుని అడిగాడు

అయ్యా, సూర్యారావుగారు! నేను మీ ఆఫీసులో ఒక దరఖాస్తు పెట్టాను అది మీరు వెంటనే దాని తాలూకు ఫైలులో పెట్టి నాకు అనుకూలంగా రాసి మీ ఆఫీసరుగారికి చూపించవలె దానికి నేను సంతోషంగా మీకు సంతోషం కలుగజేసే నిమిత్తం కొంత లంచం ఇవ్వగలను, ఇంతే సంగతులు – ఇట్లు రాజయ్య అన్నాడు

ఆ'? ఏమన్నావు? నేను నీకెట్లా కనిపిస్తున్నాను? నేను డబ్బుగానీ మరొకటిగానీ పుచ్చుకునే మనిషిని కాను నేను నిప్పులాంటి మనిషిని సూర్యారావు ఆవేశంగా అన్నాడు అతనికి బాగా చెమట పట్టేసింది . ఒల్లంతా కాలిపోతున్నట్టు ఒకటే ఆవిర్లు

రాజయ్య తాపిగా సూర్యారావును చూస్తూ అయిదు నిముషాలు నిలబడ్డాడు తర్వాత–

చూడండి నిప్పులాంటి మనిషిగారూ, డబ్బుగానీ మరొకటిగానీ మీరు పుచ్చుకోరు పోనీ 'అది ఇప్పిస్తాను సరేననండి అని దగ్గరి కెళ్లి చెవిలో చెప్పాడు

సూర్యారావు ఒళ్ళు చల్లబడింది ముఖం ముప్పాతిక ఎక్కువ వికసించింది

అట్లాగే, అట్లాగే మీ కాగితం ఇప్పుడే ఫైలులో పెట్టి ఇప్పుడే, ఇదిగో ఆఫీసరుగారికి పంపిస్తాను అన్నాడు సూర్యారావు సంతోషంతో వణికిపోతూ

రాజయ్య గర్వంగా మీసాలుమెలేసుకో బోయ్యాడు గానీ, మళ్లా నొప్పెడుతుందని మానేసి, మీసాలకు బదులు బుగ్గలు తిప్పుకుంటూ బయటి కొచ్చాడు

★ ★ ★

## ముచ్చటగా మూడో కథ:

అదొక బహిరంగ సభ వేదిక మీద నలుగురు వున్నారు వాళ్లల్లో ఒకడు నాయకుడు మిగిలిన వాళ్ళు ఉపనాయకులు వేదిక చుట్టూ పదిమంది కార్యకర్తలు తప్ప అసలు సభకు జనమే లేరు

"వేళకి సభకి రావాలని తెలియా ఈ జనానికి? నాయకుడు విసుక్కున్నాడు టైం చూసుకున్నాడు ఏడయింది అయిదు గంటల్నించి కాసుకుని కూర్చుంటే కనీసం అయిదుగురన్నా రాలేదు, కర్మ అనుకున్నాడు

పోనీ ఉపన్యాసం మొదలెట్టరాదా? ఉప నాయ కుడు అన్నాడు

"జనం లేకుండా ఎట్లా మాట్లాడ్డం? సందేహంగా అడిగాడు నాయకుడు

"ఈ చీకట్లో జనం వున్నారనుకుని మాట్లాడ్డం మొదలెట్టు వచ్చేవాళ్లే వస్తారు అన్నాడు మరో ఉప నాయకుడు

"అసలయినా ఇంతపెద్ద నగరంలో జనమే లేకుండా పోయారా? నాయకుడు ఆవేశంగా అడిగాడు

"జనం ఎందుకు లేరు? వాళ్లంతా మరో సభకి అమ్ముడుబోయారు మరి మీరేమో సభకి జనాన్ని కొనటానికి పైసా లేదన్నారాయె! సభా కార్యకర ఎదురు తిరిగాడు

నాయకుడు ఎర్ర బడ్డాడు ఈ జనం ఎట్లారారో నేనూ చూస్తాను నా శక్తి ఏమిటో నిరూపిస్తాను అని శపథంచేస్తూ మైకు దగ్గర నిలబడ్డాడు

మరు నిముషంలో ఉపన్యాసం మొదలయింది అంతే – ఒకళ్ళు, ఇద్దరూ ముగ్గురు, ముప్పయి నాలుగొందలు, తొమ్మిది వందల ఇరవైఏడు, పదహా రొందల ఎనభై తొమ్మిది , చివరకి మూడు లక్షలో ఏడు లక్షలో జనం వచ్చేశారు (మర్నాడు ఓ వార్తాపత్రిక మూడు లక్షలు అని రాస్తే మరో పత్రిక ఏడు లక్షలు అని రాసింది ) ఒకాయన పక్కనే వున్న ఇసుక దిబ్బలోంచి గుప్పెడు ఇసుక తీసి జనం మీద చల్లాడు ఒక్క ఇసుక రేణువు కూడా నేలమీద పడ్లేదు

అంతమంది జనం వచ్చేసరికి గాలి ఆగిపోయి నట్టంది శూన్యంలో తెల్లటి పొగ రావటం మొదలెట్టింది ఆ పొగ నాయకుడి నోట్లోంచి వస్తోందని అశేష ప్రజానీకం గమనించి విస్తుపోయారు ఆ పొగ అంతకంతకూ ఎక్కువయి సభలోని జనాన్ని కప్పేసింది జనంలో కొందరు ఆ పొగను కొద్దిగా వాసన చూసారు వాళ్ల మొహాలు విప్పారినయి అంతే, ఎంతో మంది జనం ఒక్కసారే లేచి చప్పట్లు కొట్టి మైదానంలోంచి బయటకు పరుగెత్తారు అంతా గంధరగోళం తొక్కిసలాట

నాయకుడు సభలో జరుగుతున్న కలకలానికి చలించకుండా ఉపన్యాసం ఇస్తూనే వున్నాడు ఉప నాయకులు ఉపన్యాసం ఆపేయమని నాయకుడ్ని ప్రార్థించారు మీదికెళ్లి మైకు లాక్కున్నారు కానీ నాయకుడు వూరుకోలేదు ఉప నాయకులని డిష్యూం డిష్యూం అని తలో పక్కకి విసిరేసాడు ఓ పక్క ఉపన్యాసం చెపుతూనే

బయటకు వెళ్లిన జనం మరి కొద్దిసేపట్లో తిరిగి వచ్చేశారు—ఖాళీ గ్యాసు సిలిండర్లతో. ఈ సారి ఆడవాళ్ళు ఎంతో మంది వచ్చారు గాల్లో వున్న



# గ్యాస్‌కేమీ ఓటు

గ్యాసుని ఆత్రంగా సిలెండర్లలో నింపుకోవాలని గొడవపడి పోయారు కొందరు సంతోషంలో సిలెండర్ల పై మూతల్ని నోటితో లాగి పారేశారు ఆశ్చర్యం గాలిలోని గ్యాసు సిలెండర్లలోకి వెళ్లి పోయింది- పాము బుట్టలోకి వెళ్లినట్టుగా నిండిపోయింది అనుకున్న వాళ్లు మళ్లా సిల్లెండర్లకు, మూతలు పెట్టి సంతోషంగా అరిచారు చివరకు జనమంతా ఇట్లా గావు కేకలేసి శపథం చేశారు

నాయకుడు జిందాబాద్! నాయకుడు జిందాబాద్!! రేపు ఎలక్షన్లలో మా ఓట్లు పక్కింటి వాళ్ల ఓట్లు వూళ్లోలేని వాళ్ల వోట్లు, వెయ్యలేని వాళ్ల ఓట్లూ, అన్ని రకాల ఓట్లూ మీకే వేస్తాం! గ్యాస్‌కే మన ఓట్లు! ఆడపడుచులారా గ్యాస్‌కే మన వోట్లు! (ఆడవాళ్లకి గ్యాస్ అంటే చాలా యిష్టం పొద్దస్తమానం దానితో నేకదా మరి పని)

ఇది జరిగిన వారం రోజుల తర్వాత వార్తా పత్రికల్లో ఇట్లా వచ్చింది

వాగుడు గ్యాస్‌తో వంట చెయ్యవచ్చు!

బహు రంగుల సభ జనవరి మూడు ఇప్పటి వరకు సైన్సు చరిత్రలో ఎంతో మంది మేదావులూ, శాస్త్రజ్ఞులు తమకు వచ్చిన ఆలోచనల్తో ప్రయోగశాలల్లో కుస్తీ పట్టి పలితాలు చూసుకుని, సైన్సు పత్రికల్లో వ్యాసాలు రాసి తర్వాత డాక్టరేటులు పుచ్చుకుంటారు ఆ ప్రయోగాలు, పలితాలు దేశం మీదకు వదులుతారు అప్పుడు జనం వాటిని ఉపయోగించుకుంటారు కానీ అందుకు బిన్నంగా ఇప్పుడు జరిగింది వేదిక మీద ఉపన్యసిస్తున్న నాయకుని నోట్లోంచి వస్తున్న గ్యాసు వంటకు పనికి వస్తుందని జనం పసిగట్టేశారు ఎంతో మంది ఖాళీ గ్యాసు సిలెండర్లను ఆ కొత్త గ్యాసుతో నింపుకున్నారు ఆ తర్వాత కొందరు శాస్త్రజ్ఞులు దీనిమీద పరిశోదనలు వెనువెంటనే జరిపారు అందులో తేలిన విషయాలు ఇవి

ఈ గ్యాసు మామూలుగా గ్యాసుకన్నా వెయ్యి రెట్లు శక్తి గలది చాలా చౌక.

దీనిని పీలిస్తే గుండెల్ని వూప పారేస్తుంది మతి భ్రమణ కలిగిస్తుంది

దీనిమీద వండిన వంటకాలు అతి రుచి కలిగి వాసనలు వెదజల్లుతాయి ఇది శరీరానికి ఆరోగ్యాన్నిస్తుందా లేదా అన్న విషయం మీద ఇంకా పరిశోదనలు చెయ్యాల్సి వుంది

* * *

ఎలక్షన్లు జరిగాయి శపదం చేసి జనం ఓట్లు వేసిన పార్టీ బ్రహ్మాండంగా గెలిచింది మంత్రి మండలి ఏర్పాటు జరిగింది అందరూ ప్రమాణ స్వీకారం చేశారు

మరునాడు జనం అంతా పెద్ద వూరేగింపుగా తమ నాయకుడి దగ్గరకు వెళ్లారు ప్రతి కుటుంబంలోనూ గ్యాసు ఒక ముఖ్యమయిన వస్తువు అది లేనిదే జీవితం గడవదు గ్యాసులేకపోతే మొగుడు పెళ్లాల మధ్య మనస్పర్ధలు ఏర్పడుతున్నాయి (ఉదా ఒకటవ కద) నిప్పులాంటి వాళ్ళు నీరుగారి పోతున్నారు (ఉదా రెండవ కధ) కాబట్టి ప్రతి కుటుంబానికి ఒక గ్యాసు పొయ్యి వుండేటట్టు చూడాలి దేశంలో సంపదంతా వున్న వాళ్ల దగ్గరే వుంది ఒక్కొక్కరి దగ్గరా రెండు మూడు గ్యాసు సలెండర్లు వున్నాయి అందువల్లే కొందరు గ్యాసు పొయ్యిలేక ఆకలి చావు చస్తున్నారు ఈ గ్యాసు దారిద్ర్యాన్ని రూపు మాపాలి మీ తొంభై సూత్రాల పధకంలో దీన్ని కూడా చేర్చి దీనికో మంత్రిని వెయ్యాలి అప్పటి గాని ఈ దేశానికి పట్టిన గ్యాసు దరిద్రం పోదు అని విజ్ఞప్తి చేశారు

దీని గురించి సభలో చర్చకు వచ్చింది ప్రజల విజ్ఞాపనలో ఎంతో నిజముందని దానికి ఒక మంత్రిని వెయ్యటంలో గల ఆవశ్యకతను నొక్కి వక్కాణించారు

వెంటనే గ్యాసు మంత్రిత్వశాఖ ఏర్పాటుకు అందరూ ఆమోదించారు

మంత్రి పదవి రాలేదనుకున్న మందురావుకి గ్యాసు మంత్రిగా బాద్యతలను అప్పగించారు

ఆ మరునాటి నుంచే ఆయనకు గ్యాస్- ట్రిక్ ట్రబులు మొదలయింది ! □

## కొత్త నాణెం

ద్వేషుల మీద ప్రేమతో
వంచకుల మీద విశ్వాసంతో
అపకారుల మీద ఓర్పుతో
రాత్రి నిద్రలో
మునిగి పోతున్నాను
అందుకే- ఉదయాన్నే
ప్రశాంతంలో తేలి
హృదయంలో ఏదో
మధుర గీతం వింటున్నాను-
సూర్య కిరణాలు అల్లుకుంటూ
పగలు
త్యాగం మీద నడుస్తున్నాను
అందుకే- అంత తేలిగ్గా
ఏ మధుర గీతాన్నీవినిపించలేని
ఈ ప్రపంచం
నా జేబులో
రూపాయి నాణెంలా వుంది!!

—ఆచార్య తిరుమల

శ్రీమతి శిరీషా అవార్డు (1984) బంగార పతకం మూడు కదల బంగారం' నవలకి లబించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అద్యక్షత వహించిన డా సి నారాయణరెడ్డి, నవలా రచయిత ఆవార్డు గ్రహీత శ్రీ రాచకొండ విశ్వనాదశాస్త్రి శ్రీ రాంషా శ్రీ ఆకెళ్ల సూర్యనారాయణమూర్తి గార్లని చిత్రంలో చూడవచ్చు

